క్లుప్తంగా

నేడు మంత్రి ఉత్తమ్ రాక

మఠంపల్లి : రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం మండలంలోని బక్కమంతులగూడెం రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బక్కమంతులగూడెం వద్ద ఎర్రగట్టుతండా రోడ్డులో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

నిందితులను శిక్షించాలి

మునగాల : సూర్యాపేట మండలంలోని జాటోత్‌తండాకు చెందిన దివ్యాంగురాలు ధరావత్ రమాదేవిని హత్య చేసిన సంఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సొంపంగు శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఒంటరిగా ఉన్న రమాదేవిని పథకం ప్రకారమే హత్య చేసినట్లు స్పష్టమవుతుందని, ఈ సంఘటనలో నిందితులకు కఠిన శిక్షపడేలా పోలీసులు చొరవ చూపాలని కోరారు. లేకుంటే వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఇరిగేషన్ ఏఈఈగా శ్రీకాంత్ ఎంపిక



గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన జుట్టుకొండ వెంకటేశ్వర్లు–జానకమ్మ చిన్న కుమారుడు జుట్టుకొండ శ్రీకాంత్ ఇటీవల విడుదలైన ఏఈఈ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఇరిగేషన్ శాఖలో ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా శ్రీకా ంత్ మాట్లాడుతూ.. అన్నయ్య చెప్పిన మాటనే మనసులో పెట్టుకొని దాని కోసమే రాత్రింబవళ్లు కష్టపడి చదివి మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డకు చెందిన చిమట సోమలింగం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు అంకతి అప్పయ్య స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల భవన్‌లో బాధితుడి కుమారుడికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చెన్నా సోమయ్య, చంద్రశేఖర్, ఎంఎస్ఎన్ రాజు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి

కోదాడ : పేదప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నామన్నారు. రైతులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నియోజకవర్గంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల ముఖ్యనాయకుల, కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తానని అన్నారు. అధికారులతో సమన్వయం చేసుకొని అభివృద్ధిలో ముందుకు వెళ్లాలని ఆమె నాయకులను కోరారు. అనంతరం పట్టణ పరిధిలోని బాలాజీనగర్ శ్మశానవాటికలో తన తండ్రి జ్ఞాపకార్థం మార్తి కృష్ణ రూ.8లక్షలతో నిర్మిస్తున్న ఫ్రీజింగ్ గదికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలు విజయవంతమవుతాయని అందుకు బాలాజీనగర్‌లో నిర్మించిన శ్మశానవాటికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలోనే ఇది ఆదర్శ నిర్మాణం కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమాల్లో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, ఏర్నేని బాబు, ఓ.శ్రీనివాసరెడ్డి, తూమాటి వరప్రసాదరెడ్డి, ఈదుల కృష్ణయ్య, బుర్రా పుల్లారెడ్డి, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

30ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

కోదాడరూరల్ : 30ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ సాధ్యమైందని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబుమాదిగ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిమిర్యాలలో ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూల తీర్పు ఇవ్వడం పట్ల ఆ సంఘం నాయకులు స్వీట్లు తినిపించుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. సుప్రీం నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అమలు చేస్తామని శాసనసభ సమావేశాల్లో చెప్పడం సంతోషకరమన్నారు. వర్గీకరణ అమలుపై భవిష్యత్ కార్యాచరణ ప్రారంభించి మాదిగ, మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణాల అబ్రహాం, అమరబోయిన సంజీవమాదిగ, జయరాజ్ మాదిగ, ప్రసాద్‌మాదిగ, కందుకూరి నాగేశ్వరరావు, ఆదినారాయణ, స్వామి, గుర్వయ్య, కాశీ, దావీదు, అశోక్, శ్రీను, నగేష్ తదితరులు ఉన్నారు.



సంబరాలలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ది హుజూర్‌నగర్ రెసిడెన్షియల్ హైస్కూల్‌లో 1999–2000బ్యాచ్ పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆటా పాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎల్లంరెడ్డి, కుమార్, వెంకట్‌రెడ్డి, వీరయ్య, విమల, వరలక్ష్మి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్య కార్యక్రమాల్లో పాల్గొనాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాయపుడి చిన్ని

కోదాడ : మేధావుల మౌనం సమాజానికి మంచిది కాదని, ప్రతిఒక్కరూ బాధ్యతగా సామాజిక చైతన్య కార్యక్రమాల్లో పాల్గొని కోదాడ ప్రాంతం అభివృద్ధి సహాయ సహకారాలు అందించాలని, అందుకు తమ సంస్థ ఒక వేదికగా ఉపయోగపడుతుందని సమాజ చైతన్య వేదిక కన్వీనర్ రామపూడి వెంకటేశ్వరరావు(చిన్ని) కోరారు. ఆదివారం పట్టణంలోని ఎంఎస్ కళాశాలలో జరిగిన సంస్థ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కోదాడ ప్రాంతంలో కొన్ని విష సంస్కృతులు ప్రబలుతున్నాయని, బాధ్యత గల వ్యక్తులుగా అందరు వాటి నిర్మూలనకు తగు కార్యాచరణ రూపొందించడంలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం సమాజ చైతన్య సంస్థ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంస్థ కన్వీనర్‌గా రాయపుడి చిన్ని, కోకన్వీనర్‌గా బంగారు నాగమణి, సభ్యులు వక్కవంతుల నరసింహారావు, డీఎస్ స్వామి, పి.గంగాధర్‌రావు, మట్టారెడ్డి, ఎస్.నర్సిరెడ్డి, వి.అప్పిరెడ్డి, జూలూరి వీరభద్రం, మల్లయ్యను ఎన్నుకున్నారు. సమావేశంలో పందిరి నాగిరెడ్డి, బడుగుల సైదులు, ఆర్.రామనర్సయ్య, భిక్షం పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి జన్మదిన వేడుకలు



నేరేడుచర్ల : సోమప్ప ఆలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

నేరేడుచర్ల : మండలంలో మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధాన కూడళ్లలో కేక్‌ను కట్ చేసి మండలంలోని సోమప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని కార్తికేయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఆకుల జగతయ్య, సైదన్న అభిమాన సంఘం నాయకులు నందిపాటి హిందూజ, దిర్శించర్ల మత్స్య శాఖ సొసైటీ చైర్మన్ పంగ నాగరాజు, పార్టీ నాయకులు వల్లపుదాసు వెంకట్‌గౌడ్, పెండెం నాగరాజుగౌడ్, కారింగుల లక్ష్మయ్యగౌడ్ తదితరులున్నారు.

రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ

హుజూర్‌నగర్ : పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు శానంపూడి సైదిరెడ్డి జన్మదినం వేడుకలను ఆ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఏరియా హాస్పిటల్లో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుందూరు కోటిరెడ్డి, నాగరాజు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

హుజూర్‌నగర్ : పట్టణంలో రజకుల కమ్యూనిటీ హాల్ నిర్మించాలని మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో పట్టణ లాండ్రీషాప్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలో ఏర్పాటు చేస్తున్న దోబీఘాట్ నిర్వహణ రజక వృత్తిదారులకే కేటాయించాలని కోరారు. అనంతరం పట్టణ లాండ్రీషాప్ యూనియన్ కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా ఇందిరాల నరసింహారావు, ప్రధాన కార్యదర్శులుగా ఇందిరాల రాంబాబు, అలవాల ఉపేందర్, మరో15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకుని సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రేపాకుల కోటయ్య, దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, దుగ్గి సాయిబాబావర్మ, ఇందిరాల రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు వడ్లానపు శ్రీను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సామ్యూల్ సన్‌కు సన్మానం

గరిడేపల్లి : మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో పెనుయేలు వర్షిప్ సెంటర్‌లో పనిచేస్తున్న పాస్టర్ జెజె సామ్యూల్ సన్ జిల్లా పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో జిల్లా మీడియా కన్వీనర్‌గా ఎన్నికైనందున మండల కేంద్రంలో ఆ సంఘస్తులు ఆదివారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాస్టర్ సామ్యూల్ మాట్లాడుతూ.. జిల్లాలోని క్రైస్తవులకు ప్రభుత్వ నుంచి వచ్చే రాయితీలను వారికి ప్రత్యక్ష పద్ధతిలో అందే వరకు పోరాటం చేస్తామన్నారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా క్రైస్తవులకు చేసిందేమి లేదని, క్రిస్మస్ దుస్తులు, క్రిస్మస్ విందు లాంటి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్ సుధాకర్, స్టీఫెన్‌పాల్, వీరస్వామి, సైదులు, హనోక్, నాగరాజు, సాత్విక్, మోషే, ఏలియా, శ్రీలత, హెప్సిబా, కృపమ్మ పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

నేరేడుచర్ల : పట్టణంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్నేహితులు ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ కట్టుకుని కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో సోమప్ప దేవాలయం కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు, ప్రముఖ వ్యాపారవేత్తలు రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఆలక సైదిరెడ్డి, పాలిశెట్టి వెంకటేశ్వర్లు, గోల సుధాకర్, పోనుగోటి జంగారావు, యడవల్లి వెంకట్‌రెడ్డి, మోహన్‌రావు, మల్లారెడ్డి, వెంకటరమణారావు, గోపాలకృష్ణ, రమేష్, నారాయణ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 4వవార్డులో మహిళలు ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ కట్టుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మంత్రి ఉత్తమ్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చిలుకూరు : మండలంలోని ఆయా గ్రామాల్లో స్నేహితుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికిఒకరు బ్యాండ్స్ కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




హుజూర్‌నగర్ : ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ కట్టుకుంటున్న మహిళలు

గరిడేపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

హుజూర్‌నగర్, కోదాడ రహదారులకు మహర్దశ

♦ 232 కోట్లతో రహదారుల విస్తరణతో పాటు హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణాలు ♦ కోదాడ పట్టణంలో విస్తరించిన పూర్వ జాతీయ రహదారి విస్తరణతో పాటు బలోపేతం చేసేందుకు 18 కోట్లు ♦ హుజూర్‌నగర్ నుండి మట్టపల్లి రహదారి 7 మీటర్ల నుండి 10 మీటర్ల కు విస్తరణ ♦ జాతీయ రహదారులతో సరి సమానంగా రహదారి నిర్మాణం ♦ తెలంగాణా-ఆంధ్రప్రదేశ్ లను కలుపుతూ. ♦ హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో హై-లెవల్ బ్రిడ్జీలకు 35.9 కోట్లు ♦ మఠంపల్లి-జాన్‌పహాడ్ మార్గం మధ్యలో వరదపురం ఊరి చివరన, రాఘవాపురం వద్ద బ్రిడ్జిల నిర్మాణాలకు రెండింటికి 17.50 కోట్లు ♦ అమరవరం-అలింగాపురం మార్గం మధ్యలో చెన్నాయిపాలెం ఊరి చివరన బ్రిడ్జి నిర్మాణానికి 11.50 కోట్లు ♦ కీతవారిగూడెం-వెల్దండ మార్గం మధ్యలోనీ తాళ్ల మొలకపురం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 6.90 కోట్లు ♦ టైంబౌండ్ ప్రోగ్రాంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సాధించిన ఘనత ఇది





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

T.R&B Department – Sanction of various Roads and Bridges pertaining to Kodad Assembly Constituency and Huzurnagar Assembly constituency - Administrative sanction for an amount of Rs.232.90 Cr under MDR Plan – Accorded - Orders - Issued.

TRANSPORT, ROADS & BUILDINGS (R.II) DEPARTMENT

G.O.Rt.No.666 — Dated:03.08.2024

Read the following:


1. From the Chief Engineer(R&B) SR&CRN, Hyderabad, Lr No: 272/ Kodad/DCE(R)/EE(R)/DEE-7/AEE/2024, Dated: 08.07.2024.
2. From the Chief Engineer(R&B) SR&CRN, Hyderabad,Lr No: 274/ Huzurnagar/DCE(R)/EE(R)/DEE-7/AEE/2024, Dated:08.07.2024.

*****

ORDER:

In the circumstances reported by the Chief Engineer(R&B), State Roads & CRN, Hyderabad in the references read above, Government, after careful examination, hereby accord administrative sanction for the following works for an amount to Rs.232.90 Cr (Rupees Two hundred thirty two crores and ninety lakhs Only) under MDR Plan under Head of account: 5054-04-MH337-GH25-SH(07)-530-531, within the sanctioned B.E.2024-25.

S. No	Constituency	Name of Work	Amnt (in Rs. Crores)
1	(A) Kodad	Widening and Strengthening of Old NH9 in Kodad town portion road from Double lane to Four lane from Km 173/4 -178/2 & 183/0 - 183/5 in Suryapet District	18.00
2	Kodad	Widening and Strengthening of PWD road to Rediakunta road from Km 0/0- 8/4 in Suryapet District	20.00
3	Kodad	Widening and Strengthening of Akupamula - Ratnavaram road from Km 0/0 - 7/5 in Suryapet District	16.00
4	Kodad	Widening and Strengthening of PWD road to Kuchipudi road from Km 0/0- 5/2 in Suryapet District	12.00
5	Kodad	Widening and Strengthening of Chilkur-Jerripothulagudem road from Km 8/0- 11/0 in Suryapet District	8.00
6	Kodad	Improvements to Thogarrai - Seethalthanda road from Km 0/0 - 4/0 in Suryapet District	8.00
		A Total	82.00
7	(B) Huzurnagar	Widening & Strengthening of PR cement factory - Kistapur X road from Km 0/0 - 10/5 in Suryapet District	15.00
8	Huzurnagar	Improvements & Strengthening of Mellacheruvu - Choutapally road from Km 0/0 - 7/1 in Suryapet District	10.00
9	Huzurnagar	Improvements & Strengthening of Huzurnagar - Mattapally road from Km 1/0- 25/0 in Suryapet District	80.00
10	Huzurnagar	Improvements & Strengthening of Mellacheruvu-Chintriyala road from Km 0/0- 10/0 in Suryapet District	10.00
11	Huzurnagar	Re-Construction of HLB at Km 1/6-8 on Keethavarigudem - Veldanda road in Suryapet District	6.90
12	Huzurnagar	Re-Construction of HLB at Km 7/6-8 on Amaravaram-Alingapuram road in Suryapet District	11.50
13	Huzurnagar	Re-Construction of HLB at Km 9/2-4 & 12/0-2 on Mattampally-Janpahad road in Suryapet District	17.50
		B Total	150.90
		Grand Total (A+ B)	232.90



::2::

2. The Chief Engineer (R&B), State Roads & CRN, Hyderabad, shall take further action in the matter accordingly.

3. This order issues with the concurrence of Finance (EBS.X) Department vide their U.O.No.2629911/303/A1/EBS.X/2024, Dated.18.07.2024

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To,
The Chief Engineer (R&B), State Roads & CRN, Hyderabad.
Copy to:
The Director of Works & Accounts, Telangana, Hyderabad.
The PS to Secretary to CM.
The P.S to Minister for R&B.
The PS to Spl. Chief Secretary to Govt., TR&B Department.
The PS to Spl. Secretary to Govt., R&B Department.
The Finance (EBS-X) Department.
Sf/Sc.

//FORWARDED: BY ORDER//

SECTION OFFICER

హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల అభివృద్ధి పై మరోసారి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు తమదైన చెరగని ముద్ర వేసుకున్నారు. దశాబ్దకాలంగా ఈ రెండు నియోజకవర్గాల ప్రజలను పట్టి పీడిస్తున్న రహదారుల నిర్మాణాల విస్తరణ, పటిష్టవంతం చెయ్యడం తో పాటు బ్రిడ్జి పునర్ వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టారు. అందులో బాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని అధికారంలోకి వచ్చిందే తడవుగా శనివారం సాయంత్రం 232 కోట్ల నిధులు విడుదల చేస్తూ జీ.వో విడుదల చేయించారు.ముందెన్నడూ లేని రీతిలో ఈ రెండు నియోజకవర్గాలకు ఇంత పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయిస్తూ జీ.ఓ విడుదల చేయించిన రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతీ రెడ్డి దంపతులు అభివృద్ధి లో తమదైన మార్క్ వేసుకోవడం ఇక్కడ ప్రత్యేకం. తమకు ఈ రెండు నియోజకవర్గాలే కళ్ళు, చెవులు అని తమను ఆదరిస్తే నియోజకవర్గాలను అద్దాలుగా తీర్చి దిద్దుతామంటూ ఎన్నికల ప్రచారంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,పద్మావతీ దంపతులు చేసిన వాగ్దానం అతి తక్కువ కాలంలో అమలులోకి రావడం అటు కోదాడ ఇటు హుజూర్‌నగర్ నియోజకవర్గాలలోనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలలో బాగంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న కోదాడ కు బైపాస్ రోడ్ ఏర్పాటు చేసినప్పటికీ అప్పటికే కోదాడ పట్టణంలో ఉన్న పూర్వ జాతీయ రహదారిని విస్తరించి అదే రహదారిని పటిష్టం చేయాలన్న నిర్ణయంతో నిధులు మంజూరు చేయించారు. మంత్రి ఉత్తమ్ కుమార్,పద్మావతీ రెడ్డి దంపతుల అభీష్టం మేరకు రాష్ట్ర ప్రభుత్వం కోదాడ పట్టణంలో విస్తరించిన పూర్వ 9 వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ తో పాటు ఆ రహదారిని పటిష్టంగా మార్చేందుకు గాను సుమారు 8.4 కిలో మీటర్ల కు 18 కోట్ల నిధులు విడుదల చేయించారు.అంతే గాకుండా సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం ఇటు తెలంగాణా అటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఉన్న మట్టపల్లి శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి హుజూర్‌నగర్ నుండి మట్టపల్లి వరకు ఉన్న 24 కిలో మీటర్ల రహదారిని విస్తరించేందుకు గాను 80 కోట్లు నిధులు విడుదల అయ్యాయి.ఇప్పటికే 7 మీటర్ల వెడల్పు ఉన్న ఈ రహదారిని పది మీటర్లకు పెంచి జాతీయ రహదారితో సరి సమానంగా ఈ రహదారి నిర్మాణం జరిగేలా అనుమతులు మంజూరు అయ్యాయి.తెలంగాణా-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ను కలుపుతూ ఈ రహదారిని నిర్మించ నున్నారు.ఇది పూర్తి అయితే ఇకపై అంతర్ రాష్ట్రాల మధ్యన రవాణా సులభతరమౌతుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోనీ అంతర్గత రహదారుల మీద పూర్వంలో కట్టిన చిన్న చిన్న కల్వర్టులను విస్తరించి పెరిగిన రద్దీకి అనుగుణంగా హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణాలకు గాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 35.9 కోట్లు మంజూరు చేయించారు. తాజాగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన (జీ.ఓ నెంబర్ 666)లో మంజూరీ అయిన నిధులతో నిర్మించ తలపెట్టిన రహదారుల విస్తరణ,హై-లెవల్ బ్రిడ్జిల నిర్మాణాల వివరాలిలా ఉన్నాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండల కేంద్రం నుండి చారిత్రాత్మక జాన్ పహాడ్ మార్గం మధ్యలోని వరదాపురం ఊరి చివరన ఒకటి,అదే మార్గంలో ఉన్న రాఘవాపురం వద్ద నిర్మించ తలపెట్టిన హై లెవల్ బ్రిడ్జిలకు 17.50 కోట్లు,అదే నియోజకవర్గ పరిధిలోని అమరవరం -అలింగాపురం మార్గం మధ్యలోని చెన్నాయిపాలెం వద్ద నిర్మించ తలపెట్టిన హై-లెవల్ బ్రిడ్జికి 11.50 కోట్లు,గరిడేపల్లి మండలం కీతవారిగూడెం-వెల్దండ గ్రామాల మధ్యలో ఉన్న తాళ్లమొలకాపురం ఊరి చివరన నిర్మించ నున్న బ్రిడ్జికి 6.90 కోట్ల రూపాయలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా మంజూరు చేయించారు.తాజాగా విడుదల అయిన 232 కోట్ల మొత్తంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్‌నగర్ నియోజకవర్గానికి 150.90 కోట్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేయించారు. అదే విదంగా పి.ఆర్ సిమెంట్ ఫ్యాక్టరీ నుండీ కిష్టాపురం క్రాస్ రోడ్ వరకు ఉన్న పది కిలో మీటర్ల రహదారిని డబుల్ రోడ్ గా విస్తరించేందుకు 15 కోట్లు, మేళ్లచెరువు నుండి చౌటపల్లికి 10 కోట్లు,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజకీయ అరంగ్రేటం తో 1994 నుండి పురోగతి వైపు ప్రయాణిస్తున్న మేళ్లచెరువు మండల కేంద్రం నుండి చింత్రియాల వరకు అదే రహదారి విస్తరణ పనులకు 10 కోట్ల నిధులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేయించారు.ఉత్తమ్ పద్మావతీ ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గ పరిధిలో ఉన్న పి డబ్ల్యు డి అధీనం లో ఉన్న రెడ్లకుంట రహదారిని సుమారు 8.4 మీటర్ల విస్తరణకు గాను 20 కోట్లు,ఆకుపాముల-రత్నవరం 7.5 కిలో మీటర్లకు గాను 16 కోట్లు ,పి డబ్ల్యు డి అధీనం లోని కూచిపూడి లో 5.2 కిలోమీటర్లకు 12 కోట్లు,అదే కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు నుండి జెర్రిపోతులగూడెం వరకు 3 కిలోమీటర్లకు 8 కోట్లు,తొగ్గారాయి నుండి శీతల తండా వరకు జరిగే రహదారుల పునర్ వ్యవస్థీకరణ పనులకు 8 కోట్లు మొత్తం కోదాడ నియోజకవర్గానికి కోదాడ పట్టణంలోనీ పూర్వ జాతీయ రహదారి విస్తరణ తో కలుపుకుని మొత్తం 82 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం సాయంత్రం ప్రత్యేక జీ.వో విడుదల చేసింది. ముందెన్నడూ లేని రీతిలో ఇంత పెద్ద మొత్తంలో ఏక కాలంలో 232.90 కోట్లు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్ కుమారెడ్డి ఆ రెండు నియోజకవర్గాలపై కెప్టెన్ దంపతుల అభివృద్ధి మార్క్ అంటే ఇదీ అనీ మరో మారు రుజువు చేసుకున్నారు. అధికారంలోకీ వచ్చిందే తడవుగా అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని అటు కోదాడ ఇటు హుజూర్‌నగర్ నియోజకవర్గాల ప్రజలు అభినందిస్తున్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసం ముందు ఇంతటి పురోగతి అంటే ఆషా మాషీ ఎంత మాత్రం కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి.